# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



ఎల్కతుర్తి మండలంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, పక్కన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

- అభివృద్ధి చేశా.. మళ్లీ ఆశీర్వదించండి
- ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు
- హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్

ఎల్కతుర్తి, అక్టోబర్ 31 : అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయమని హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. మండలంలోని సూరారం, వల్భాపూర్, వీరనారాయణపూర్, దగ్గుర్‌పల్లి, పెంచికల్‌పేట, కోతులనడుమ గ్రామాల్లో మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి, జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీశ్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయమన్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అధిష్టానాలు ఢిల్లీలో ఉంటే, మా హైకమాండ్ మాత్రం ప్రజలేనని చెప్పారు. ఓట్ల కోసం మాత్రమే వచ్చే ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మవద్దని, హుస్నాబాద్‌లో ప్రజలు బీఆర్‌ఎస్ వైపే ఉన్నారన్నారు. ఈ నెల 30న కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

### పొన్నం ప్రభాకర్‌కు అవగాహన లేదు

**- జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్**

పొన్నం ప్రభాకర్‌కు ఈ ప్రాంతంపై అవగాహన లేదని, ఏ గ్రామం ఎక్కడ ఉంటుందో కూడా ఆయన తెలియదని జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్ ఆరోపించారు. పొన్నం ప్రభాకర్ బీసీలకు ఏనాడు కూడా న్యాయం చేయలేదని, ఎంపీగా ఉండి జనగణన గురించి ఎందుకు మాట్లాడలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత అభ్యర్థిగా, ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్ నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల్లో నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌కు నీరా'జన'ం

ఆయా గ్రామాల్లో మహిళలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ ప్రచారంలో పాల్గొన్నారు. బతుకమ్మలు, కోలాటాలు, బోనాలతో ఘనస్వాగతం పలికారు. గౌడ సంఘాల నాయకులు మోకులతో వచ్చి సతీశ్‌కుమార్‌కు మద్దతు పలికారు. అన్ని గ్రామాల్లో యువకులు బైక్ ర్యాలీలు నిర్వహించారు. సూరారంలో ప్రచార రథంపై ఉన్న సీఎం కేసీఆర్ చిత్రపటానికి వృద్ధురాలు మొక్కడం అందరినీ ఆకట్టుకున్నది. ఎమ్మెల్యే సతీశ్ మండలంలో నిర్వహించిన ప్రచారం విజయవంతం కావడంతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం కనపడింది.

### పరాయి పెత్తనం కాదు.. ఆత్మగౌరవంతో బతకాలి

**-మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి**

నియోజకవర్గంలో పరాయి వారు పోటీ చేస్తే ఓట్లు ఎలా వేస్తామని, ఆత్మగౌరవంతో ఇంటి వారినే గెలిపించుకోవాలని మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి ప్రజలను కోరారు. ఆయా గ్రామాల్లో పెద్దిరెడ్డి మాట్లాడుతూ మళ్లీ ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్ లక్ష మెజార్టీతో గెలుస్తారని, అందులో అనుమానం లేదన్నారు. కాంగ్రెస్ క్లచ్ బెంగళూరులో ఉంటే, గేర్ ఢిల్లీలో, డ్రైవర్లు హైదరాబాద్‌లో ఉన్నారని విమర్శించారు. ఏదో రాష్ట్రం నుంచి వచ్చిన నేతలు ఇక్కడి ప్రజలకు ఏం చేయాలో ఎలా తెలుసని ప్రశ్నించారు. కాంగ్రెస్ సీఎం ఎవరో తెలియదని, 12 మంది సీఎం అభ్యర్థులు ఉన్నారని ఎద్దేవా చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

## మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేద్దాం

కోహెడ, అక్టోబర్ 31 : తెలంగాణలో మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేద్దామని బీఆర్‌ఎస్ మండల నాయకులు అన్నారు. ఎమ్మెల్యే సతీశ్ కుమార్ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. మండలంలో కాంగ్రెస్ గ్లోబర్ ప్రచారమేనన్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం కాంగ్రెస్ దిగజారుడు తననానికి నిదర్శనమన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్ మట్లాడారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేడయం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తక్కల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, ఏఎంసీ వైస్ చైర్మన్ సంది రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రసమయికి మద్దతుగా ప్రచారం



బెజ్జంకిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బెజ్జంకి, అక్టోబర్ 31: మానకొండూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ మద్దతుగా మండల కేంద్రంతోపాటు, దాచారం, వీరాపూర్‌తోపాటు పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత చేసే సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రచారం

అక్కన్నపేట, అక్టోబర్ 31 : మండలంలోని నందారం, తురుకవానికుంట, ధర్మారం, మల్‌చెర్వుతండా, గోవర్ధనగిరి, కపూర్‌నాయక్‌తండా, పోతారం(జే), మసిరెడ్డితండా, రేగొండ, బొడిగపల్లి గ్రామాల్లో బుధవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉదయం 10 నుంచి రాత్రి 8 వరకు ప్రచారం కొనసాగుతుందని తెలిపారు. కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో, మార్కెట్ డైరెక్టర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రచారాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గొర్రెలు, మేకలకు టీకాలు వేయించాలి

బెజ్జంకి, అక్టోబర్ 31: గొర్రె, మేకలకు పారుడు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి సత్యప్రసాద్‌రెడ్డి కోరారు. మండలంలోని తోటపల్లిలో మంగళవారం పారుడువ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారుడు వ్యాధితో గొర్రె, మేకలకు తీవ్ర నష్టం జరుగుతుందని, తప్పకుండా టీకాలు వేయించుకోవాలని, ఈ అవకాశాన్ని గొర్రెలు, మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది వేణుగోపాల్, రాజు పాల్గొన్నారు.



గొర్రెలకు టీకా వేస్తున్న జిల్లా పశువైద్యాధికారి సత్యప్రసాద్‌రెడ్డి



మాట్లాడుతున్న ఆర్‌వో బెన్ షాలోమ్

## ఎన్నికల నియమావళిని పాటించాలి

హుస్నాబాద్, అక్టోబర్ 31 : ఎన్నికల నియమావళిని ప్రతిఒక్కరూ పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో బెన్ షాలోమ్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ ఐవోసీ భవనంలో జరిగిన పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో తగిన ఏర్పాట్లను ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఉన్న ప్రతి అధికారికి ఈవీఎంలపై సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో పీవో, ఏపీవోలు, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం



హుస్నాబాద్‌లో ఓటర్లకు మ్యానిఫెస్టోను అందజేస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

- మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న
- ఇంటింటికీ మ్యానిఫెస్టో అందజేత

హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 31 : అన్నివర్గాలకు బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో మంగళవారం ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను అందజేశారు. హుస్నాబాద్‌ను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ ఎంపీపీలు వెంకట్, సుజాత, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, రేణుకాఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు గూళ్ల రాజు, వాల సుప్రజ, బొజ్జ హరీశ్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, మాజీ వైస్ చైర్మన్ బొలిశెట్టి సుధాకర్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతినాయక్

## సతీశ్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

హుస్నాబాద్, అక్టోబర్ 31 : హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పలు గిరిజన సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం హుస్నాబాద్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో జరిగిన గిరిజన సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ తిరుపతినాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గిరిజనులు చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. కొందరు గిరిజన నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో గిరిజన తండాలు అభివృద్ధి చెందాయన్నారు. గిరిజనుల ఓట్లన్నీ కారుగుర్తుకే పడేలా తండాల్లో తీర్మానం చేస్తున్నామన్నారు. సమావేశంలో అక్కన్నపేట ఎంపీపీ లక్ష్మీబీలూనాయక్, జడ్పీటీసీ మంగ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ రామచంద్రంనాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ రాజునాయక్, నాయకులు మాలోత్ సత్యంనాయక్, భూక్యా కృష్ణనాయక్, శ్రీనునాయక్, మోహన్‌నాయక్, జవహర్‌నాయక్, తిరుపతినాయక్, లాలూనాయక్ పాల్గొన్నారు.